నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
ఆదివారం ఆగస్టు 11, 2024 www.navatelangana.com

దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన

పోలీసులను డిస్మిస్ చేయాలి

ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

ఐద్వా, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శులు రత్నమాల, కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

బంగారం దొంగతనం చేశారనే నేపంతో దళిత మహిళను విచారణ పేరుతో వివస్త్రను చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను డిస్మిస్ చేయాలని ఐద్వా, వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ లు డిమాండ్ చేశారు. షాద్ నగర్ ఘటనను నిరసిస్తూ శనివారం నగరంలోని పాపయ్యపేట చమన్ వద్ద ఐద్వా కెవిపిఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్ లు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన దళిత మహిళ సునీత తన ఇంటి పక్కన గల నాగేంద్ర అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంతులించిందనే నేపంతో రాత్రి 8గంటల సమయంలో పోలీస్ స్టేషన్ కు పిలిపించి మగ పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరి కర్రలతో కొట్టడం సిగ్గుచేటు అన్నారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి తోపాటు నలుగురు పోలీసులు దళిత మహిళతో పాటు 9వ తరగతి చదువుతున్న ఆమె కుమారున్ని, భర్తను తీవ్రంగా కొట్టడం చాలా బాధాకరమన్నారు. దళిత మహిళా సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటనపై సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేసి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు రంగరాజు విజయ, రాజమణి, సక్కుబాయి, కోమల, జయ, స్వప్న, గంగమ్మ కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రజా కళాకారులందరికీ..

కల్చరల్ గుర్తింపు ఇవ్వాలి

నవతెలంగాణ-నర్సంపేట

అర్హులైన ప్రజా కళాకారులకు కల్చరల్ గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఐత శ్రీకళ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా న్యాటమండలి సమావేశంలో కృష్ణ మాట్లాడారు. శ్రమతో పాటే పాట పుట్టిందని పాట యక్షగానమై, సింధు, బాగోతమై, ఒగ్గు కథ, గొల్ల సుద్దులు, జమలుకుల కథ, నాటికలు, నాటకాలతో శాస్త్రీయ, జానపద, గిరిజన సంప్రదాయక నృత్యాలతో విభిన్న కళారూపాలతో పరిపూర్ణత చెంది కళగా రూపుదిద్దుకొందని తెలిపారు. ప్రజల్లో నుంచి వచ్చిన కళను ప్రజల కోసం, ప్రజా ప్రయోజనం కోసం ప్రదర్శించాలన్న ధృడ సంకల్పంతో కళాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపడానికి 1943మే 5న ముంబాయి నగరంలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) ఆవిర్భవించిందన్నారు. నాడు తెలంగాణ నిజాంకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనేల ప్రజానాట్యమండలి క్రీయశీలకంగా వ్యవహరించిందని తెలిపారు. ప్రజలను చైతన్యం నింపడానికి కళాకారుల సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన కళాకారులకు కల్చరల్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, బస్సులు, రైళ్లలో రాయితీ కల్పించాలన్నారు. వృద్ధ కళాకారులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలని, అన్ని జిల్లాలలో మినీ రవీంద్ర భారతి కల్చరల్ భవనాలను నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో జనసేవ దళ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షులు గన్నారం రమేష్, బీకేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కపెల్లి రమేష్, మియాపురం గోవర్ధన్, ప్రజా న్యాటమండలి జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల సుప్రియ, అముడాల సుమలత, పాలక కవిత, పవన్ కుమార్, స్వప్న, హంస, మంజుల బోళ్ల హరిత, రాధిక, స్వరూప, ఎల్లాపురం భవాని, శనిగరపు రాము పాల్గొన్నారు.



ఈ నెల 14న కార్మికుల నైట్ విజిల్ కార్యక్రమం

అల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 14న చేపట్టిన కార్మికుల నైట్ విజిల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం శివనగర్‌లోని ఏఐటయూసీ జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టియు, ఐఎన్టియుసి, ఏఐసిసిటీ, టీఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శులు గన్నారపు రమేష్, ముక్కెర రామస్వామి, గంగుల దయాకర్, పుల్లా రమేష్, అక్కెనపల్లి యాదగిరి, సుంచు జగదీశ్వర్, కుసుమ శ్యామ్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలన్నారు. నాడు దేశాన్ని వదిలి వెళ్లండి అని తెల్లదొరలకు పిలుపునిస్తే నేడు ప్రధాని నరేంద్రమోడీ విదేశీ పెట్టుబడిదారీ కంపెనీలకు ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లను పెట్టుబడిదారులకు ఏజమానులకు అనుకూలంగా చట్టాలు చేయడం భారత జాతీయ మానిటైజేషన్ పెద్ద కార్పోరేట్లకు ఆర్థిక వెసులుబాటు కల్పించే చర్యలను వేగవంతం చేసిందన్నారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి శ్రావణ్‌పల్లి బొగ్గు బ్లాకులను వేలం వేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కేంద్రంలోని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు చెన్నకేశవులు, దామెర కష్ణ, ఎండి యాకూబ్, పసునూరు రాజు పాల్గొన్నారు.



పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా

వల్లపాటి రాజ్‌కుమార్

నవతెలంగాణ-సంగెం

రాష్ట్రంలో పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న వల్లపాటి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో మండలం అధ్యక్షులు కందగట్ల నరహరి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా తనకు అవకాశమివ్వాలని ఓటు అభ్యర్థించారు. కీ.శే.రామ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంను రాష్ట్రప్రభుత్వ ఆమోదం పొంది రాష్ట్రంలోనే పద్మశాలి కుల సంఘం రాష్ట్ర ఎన్నికలు ప్రజాసామ్యంగా సుమారు 50000 మంది పద్మశాలి ఓటర్లుగా నమోదు చేశారని అన్నారు. రామ శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు. మండలంలో 630మంది పద్మశాలి ఓటర్లు ఉన్నారని, మీరు సీరియల్ నంబర్ 2మగ్గం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని హైదరాబాద్, జిల్లా కేంద్రాలలో పద్మశాలి భవనాలను నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 18 ఆగస్టు 2024న రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు 101పోలింగ్ కేంద్రాలలో జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బాల్నె శరత్‌బాబు, వివిధ జిల్లాల అధ్యక్షులు వేముల బాలరాజు, చంద మల్లయ్య, మచ్చ సుధాకర్ రావు, అప్పం శ్రీనివాస్, వేముల వెంకన్న, కేడిక్యాల సమ్మయ్య, అడిచర్ల శ్రీనివాస్, గూడ వెంకట స్వామి, సంగెం మండల నాయకులు పాల్గొన్నారు.



చింతనెక్కొండ కాంగ్రెస్ పార్టీ

ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా యాకయ్య

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా తాళ్ల యాకయ్యను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ నియమించారు.ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడారు. పార్టీ బలోపేతానికి తన వంతుగా కషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్,నాయకులు గురువారావు, రాం చందర్‌రావు, చలపతి రావు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్ధన్నపేటలో దొంగల బీభత్సం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం రాత్రి దొంగలు బీభత్సం సష్టించారు. అర్ధరాత్రి కాళిక వైన్స్‌లో చొరబడి సీసీ కెమేరాలను పగులకొట్టి డీవీడీ, హార్డ్ డిస్క్‌ను, మద్యం బాటిళ్లు, 40వేల నగదును ఎత్తుకెళ్లారు. దీంతో షాపు నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని ఓ మెకానిక్ షాపు, మెడికల్ షాపులో సైతం దొంగతనం చేసినట్టు స్థానికులు చెబుతున్నారు. ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో క్లూస్ టీంను ఏర్పాటు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సూర్య ప్రకాష్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రుణమాఫీపై రైతుల్లో గుబులు

సాంకేతిక లోపాలతో పరేషాన్

నాడు అంతే.. నేడు ఇంతే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గాని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాని ఇచ్చిన రుణమాఫీలో పూర్తిస్థాయిలో రైతులకు లబ్ది చేకూరడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్‌లోనే రైతు డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఇందులో భాగంగా రూ.2 లక్షల రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించారు. ఎట్టకేలకు రుణమాఫీ జూలై 18వ తేదీన తొలిదశలో రూ.1లక్ష రుణాలలోపు రుణాలను మాఫీ చేశారు. రెండో విడతలో రూ.1.50 లక్షలలోపు రుణాలను జూలై 30వ తేదీన మాఫీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ రెండు విడతల్లో రూ.1.09లక్షల మంది రైతులకు రూ.1,526.68 కోట్ల మేరకు రుణాలను మాఫీ చేశారు. మూడో విడత రూ.2 లక్షలలోపు రుణాలను ఆగస్టు 15వ తేదీలోపు మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే. రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏవైనా రుణమాఫీలో అనేక సాంకేతిక లోపాలతో రైతులు రుణమాఫీని పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారన్నది సుస్పష్టం.

రుణమాఫీ వర్తించక రైతుల్లో గందరగోళం

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో తొలి విడతలో వాణిజ్యబ్యాంకులకు అనుబంధంగా వున్న సీడెడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రుణమాఫీ వర్తించలేదు. రెండో విడతలో ఇందులో కొన్ని సంఘాలకు రుణమాఫీ వర్తించింది. దీంతో రైతుల్లో మరింత గందరగోళం పెరిగింది. ఒకే గ్రామంలో ఒకే సొసైటీలో ఒక రైతుకు మాఫీ అయితే మరో రైతుకు మాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో వున్నారు. జనగామ జిల్లా చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామానికి చెందిన అంకేశ్వరపు రాజేందర్ అనే రైతు 2023 జూలైలో చిన్నపెండ్యాల ఎస్‌బీఐ నుండి రూ.84వేల రుణాన్ని తీసుకున్నారు. రాజేందర్‌కు తొలి విడతలో రుణమాఫీ చేయాల్సి వుండగా, చేయలేదు. దీంతో బ్యాంకు అధికారులను సంప్రదించగా, మాకేం తెలియదు.. హెడ్ ఆఫీసు నుండే వివరాలన్నీ ప్రభుత్వం తీసుకుంది.. మూడు విడతల రుణమాఫీ పూర్తయ్యాక, ఇలా మిస్సయిన వాటిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారని 'నవతెలంగాణ'కు వివరించారు. చిన్నపెండ్యాల ఎస్‌బీఐలో రాజేందర్‌తో పాటు మరో ముగ్గురు రైతులది ఇదే పరిస్థితి. దీంతో ఆ రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది.



నాడు అంతే.. నేడు అంతే..

రుణమాఫీలో తొలి నుండే ఇదే అయోమయం కొనసాగుతుంది. రుణమాఫీపై ప్రభుత్వాలు చేసే ప్రకటనలు అంతా ఇంతా కాదు. 2018లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1లక్షలోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేవలం హన్మకొండ జిల్లాలోనే 96వేల మంది రైతులు ఇందుకు అర్హత సాధించారు. కాని కేవలం సుమారు 25వేల నుండి 30వేల మంది రైతులకు మాత్రమే రూ.250కోట్ల మేరకు రుణమాఫీ జరిగింది. సుమారు 60వేల పైచిలుకు రైతులకు రుణమాఫీ జరుగలేదు. అనేక సాంకేతిక కారణాలు, సకాలంలో రుణాలను రెనివల్ చేయకపోవడం, కంప్యూటరీకరణలో జాబితాల రూపకల్పనలో జరిగిన లోపాలు తదితరాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

రుణమాఫీ వర్తించని అర్హులైన రైతుల విషయంలో ప్రకటన చేయాలి

రుణమాఫీ వర్తించని అర్హులైన రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలి. నియమ, నిబంధనలపై స్పష్టత కూడా లేకపోవడం, ప్రభుత్వ శాఖల నడుమ సమన్వయం లేకపోవడంతో రైతుల సందేహాలకు సమాధానమిచ్చే వారు లేరు. రెండు విడతల్లో రుణమాఫీ కాని రైతులు అన్ని అర్హతలున్న మాకు రుణమాఫీ ఎందుకు కాలేదని అడిగితే అధికారులు, బ్యాంకర్ల నుండి సమాధానం లేదు. రైతులు బ్యాంకులు, కలెక్టర్ ఆఫీసుల చుట్టు తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలి.



ఎం. చుక్కయ్య (తెలంగాణ రైతు సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి)

రుణమాఫీ వర్తించని రైతులపై స్పష్టత లేదు..

రెండు విడతలుగా జరిగిన రుణమాఫీ వర్తించని అర్హులైన రైతుల పరిస్థితిపై నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం ప్రకటించకపోవడం రైతాంగంలో ఆందోళన కలిగిస్తుంది. రుణమాఫీ రాలేదని రైతులు బ్యాంకులు, సొసైటీలు, కలెక్టరేట్‌ల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. అన్ని అర్హతలున్నా ఎందుకు రుణమాఫీ వర్తించలేదనే విషయంలో రైతుల ప్రశ్నలకు వ్యవసాయ శాఖ, సహకార శాఖ, బ్యాంకర్లు ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదు. దీంతో రైతుల్లో మరింత ఆందోళన వ్యక్తమవుతుంది. దీనిపై పూర్తి అజమాయిషీ ఏ ఒక్క శాఖకు లేకపోవడం, ప్రభుత్వ శాఖల మధ్య సరైన సమన్వయం కూడా లేకపోవడంతో రైతుల పరిస్థితి గందరగోళంగా మారింది. ఒక పెన్షనర్ తనకు రుణమాఫీ కాలేదని కలెక్టరేట్‌కు వచ్చి వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించారు. పెన్షనర్ కాబట్టే రుణమాఫీ వర్తించకపోయి వుండొచ్చని వివరణనిచ్చారు. రైతుబంధు పడుతుంది కదా, మరీ రుణమాఫీ ఎందుకు జరుగదు అని ఆయన ప్రశ్నిస్తే అధికారుల నుండి సమాధానం లేదు.

అంతర్గత రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో సుమారు రూ.3లక్షల సీడీఎఫ్ నిధులతో 80మీటర్ల అంతర్గత రోడ్డు నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి దిశగా అడుగులు ముందుకు వేస్తోందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ రాం చందర్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మతుల కుటుంబాలకు పరామర్శ

మండలంలోని ఏనుగల్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఒగ్గుల చిలకమ్మ, చింత నెక్కొండ గ్రామానికి చెందిన కుడికాల సరోజన వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం సందర్శించి మతుల కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

వర్ధన్నపేట పట్టణంలో నేటి నుండి 11నుండి 17వరకు వరకు ప్రతి రోజూ ఉదయం 9గంటల నుంచి ఒంటి గంట వరకు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

గ్రామాల్లోనే ఏపీజీవీబీ బ్యాంక్ సేవలు

నవతెలంగాణ-నెక్కొండ

గ్రామాల్లోని ప్రజలు, ఖాతాదారుల వద్దకే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలను విస్తరిస్తున్నట్లు నెక్కొండ బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ రాజు చెప్పారు. మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో శనివారం బ్యాంకు మిత్ర వడ్డె మమత వద్ద మైక్రో ఏటీయం ద్వారా బ్యాంకు పాసు పుస్తకం ప్రింటింగ్ సేవలను మేనేజర్ రాజు ఐరిక్స్ టెక్నాలజీ సంస్థ ప్రతినిధులతో కలసి ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు సేవలను మరింత విస్తరించే, ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు గ్రామాల్లోనే పాసుపుస్తకాల ప్రింటింగ్‌తో పాటు పలు సేవలను అందిస్తున్నామన్నారు. మినీ బ్యాంకు ద్వారా ఖాతాదారులు డబ్బులు తీసుకోవడం, చెల్లించడం, జమ చేసుకోవడంతోపాటు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకోచ్చామన్నారు. బ్యాంకు మిత్రల వద్ద ప్రతిపాయింట్లలో ప్రింటింగ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. కార్యక్రమంలో ఐరిక్స్ ఇంచార్జ్ పసునూరి శోభన్, చానల్ మేనేజర్ కక్కెర్ల అనిల్, బ్యాంకు మిత్ర సూర్య, సీఏలు విజయ్, స్వప్న, మనేష్ పాల్గొన్నారు.



అసంపూర్తి రోడ్డు నిర్మాణంతో అవస్థలు

- రూ.2కోట్ల40లక్షల రోడ్డు నిర్మాణ పని వృథా
- ఉత్సవ విగ్రహాలుగా సంబంధిత అధికారులు
- తిర్మలాయపల్లి ప్రజలకు తప్పని తిప్పలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాయపర్తి రైతులు

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న తిర్మలాయపల్లి గ్రామానికి వేసిన రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా ముగియడంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే.. రాయపర్తి మండల కేంద్రం నుంచి మంచినీళ్ల చెరువు కట్ట మీదుగా తిర్మలాయపల్లి గ్రామానికి 2018లో అప్పటి ఎమ్మెల్యే, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2కోట్ల40లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక లీడర్ కాంట్రాక్ట్ టెండర్‌ను చేజిక్కించుకున్నాడు. నత్త నడక వేగంతో నిర్మాణ పనులను పూర్తి చేశాడు. అది కూడా తిర్మలాయపల్లి నుంచి రాయపర్తి మండల కేంద్రం వరకు కాకుండా మంచినీళ్ల చెరువు కట్ట మధ్యలో వరకే బీటీ రోడ్డును నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. దాని తర్వాత గతంలో ఉన్నట్టుగానే గుంతలు పడిన మట్టి రోడ్డు ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మధ్య కాలంలో వర్షాలు పడడంతో రోడ్డు బురదమయంగా మారిపోయి నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని ఆ వైపు వెళ్లే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయపర్తి మండల కేంద్రం వరకు నిర్మించాల్సిన రోడ్డు మధ్యలోనే నిలిపివేయడంతో కాంట్రాక్టర్ అసమర్థత లేక అధికారుల చేతివాట వ్యవహారమా ? అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఇదిలా ఉండగా గతేడాది ముమ్మరంగా వర్షాలు పడిన సమయంలో సుమారు రెండు లక్షల స్పెషల్ గ్రాండ్ నుంచి చారణ పైసలతో కట్టపై మొరంపోసి బారాన పైసలు జేబు నింపుకున్నట్లు ప్రజలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ ఏఈని వివరణ కోరగా రాయపర్తి గ్రామపంచాయతీ నిధుల నుంచి మొరం పోసినట్లు తప్పుడు సమాచారం ఇచ్చారు అని పలువురు తెలుపుతున్నారు. ఎక్కడైనా మండల కేంద్రం నుండి గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు చేపడతారు. కానీ ఈ రోడ్డు విషయంలో గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం విడ్డూరంగా ఉందంటున్నారు. స్థానికులు. ఇప్పటికైనా పాలకులు రోడ్డుపై దష్టి పెట్టి పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.



జనాలకు చాలా ఇబ్బంది ఐతంది

రోడ్డు కట్ట మధ్యలో వరకు రోడ్డు పోసి మిగతాది వదిలిపెట్టడంతో చాలా ఇబ్బందిగా ఉంది. వాన పడితే మొత్తం బురద బురద తయారవుతుంది. ఈ వైపు వెళ్లే రైతులను హరిగోస పడుతున్నాం. ఇప్పటికైనా రోడ్డు ఊర్లో వరకు వేయాలి.



ముద్రబోయిన వెంకన్న (రాయపర్తి)

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ-తాడ్వాయి

నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని తాడ్వాయి ఎస్సై ననుగంటి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో కాటాపూర్, నర్సాపూర్(పిఏ), తాడ్వాయి, కామారం(పిటి) గ్రామాలలో పోలీసులు, ప్రజల సహకారంతో శనివారం సీసీ కెమె రాలు ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మండ లంలో లింగాల బంధాల జీపీలు గాక, మిగతా 16గ్రామపంచాయతీలో ఈ రెండు రోజులలో సీసీ కెమెరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదట మండల వ్యాప్తంగా 18జీపీలకు, ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రెండవ దశలో 18 గ్రామ పంచాయతీల 26 ఆమ్లెట్ విలేజ్ లకు సీసీ కెమెరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గ్రామస్తులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. కాగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వచ్చిన అనధికాలంలోనే (తక్కువ కాలంలో) గ్రామాల్లో శాంతిభద్రతల విషయంలో, గ్రామాల అభివద్ధి విషయంలో ముందుండి ప్రజల మనలను పొందుకుంటూ, గ్రామాల అభివద్ధికి తోడ్పడుతున్నారని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు ఆయన కృషిని ప్రశంసించి, కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



హేమాచలంలో ప్రముఖుల పూజలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీమల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. మల్టీ జోన్ ఐజీ తరుణ్ జోషి, ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనక దుర్గమ్మ ఆలయం చైర్మన్ రాం బాబులు ఆలయానికి విచ్చేయగా ఆలయ అర్చకులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ విశేషాలను స్థల పురాణాన్ని వివరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలను వారికి అందజేశారు. కార్యక్రమంలో ఏటూరునాగారం ఓఎస్డీ, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, సీఐ అనుముల శ్రీనివాస్ వంగపేట ఎస్సై టీవిఆర్ సూరి పాల్గొన్నారు.



గుడుంబా అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-వాజేడు

గుడుంబా, గంజాయి లాంటి మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వాజేడు ఎస్సై రుద్ర హరీష్ తెలిపారు. శనివారం వాజేడు గ్రామంలో గుడుంబా అమ్మే ఇండ్లలో తనిఖీలు చెయ్యగా చెన్నం నర్సయ్య, కుర్సం పద్మ కుర్సం సీత, మడప తులసి, కుర్సం మణెమ్మ నుంచి 55లీటర్ల గుడుంబా పట్టుబడింది, పట్టుకున్న గుడుంబాని సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



వయనాడు ప్రజలకు సహాయార్థం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిధిసేకరణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేరళ రాష్ట్రంలోని వయనాడు ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు ప్రజలు ఆస్తులు భారీ ప్రాణ నష్టం జరగడంతో వారికి సహాయార్థంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిధి సేకరించారు. ఈసహాయనిధిని స్థానిక ఎస్సై శ్రీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చెక్కురూపంలో పాటు ఆర్థిక సహాయం కూడా చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయనాడులో కురిసిన భారీ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం ప్రాణ నష్టం భారీగా కావడం. ఆ ప్రజల ను ఆదుకోవడం కోసం విరాళాలు సేకరించడం మంచి నిర్ణయమన్నారు. ఆ రాష్ట్ర ప్రజల కోసం సేవ దక్పథం కలవారు ఆ రాష్ట్రానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అయినవోలు మండలంలో సహాయ నిధి సేకరించి పార్టీ జిల్లా కమిటీకి కార్యదర్శి బొట్ల చక్రపాణికి రూ.8260 అందజేయడం జరిగిందని జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ, పాలిటి కమిటీ ద్వారా కేరళకు అందజేస్తారని లింగయ్య తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేకరణకు ప్రజలు పెద్ద ఎత్తున సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొంకల నారాయణరెడ్డి, మాదాసి యాకూబ్, కుంకాల కమిల, మండల నాయకులు మద్దెల నాగరాజు బొమ్మకంటి యాకయ్య, మాదాసి ప్రభాకర్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింప చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

ఆగస్టు 10న జాతీయ నిరసన దినం సందర్భంగా వరంగల్ దయసిస్ ఎస్సీ, బీసీ కమిషన్ ఆధ్వర్యంలో శనివారం హన్మకొండ కలెక్టరేట్‌లో నిరసన తెలిపారు. క్రైస్తవ మతం స్వీకరించిన ఎస్సీలకు, ఎస్సీ రిజర్వేషన్ లు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఆటంకంగా వున్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ పారా 3ని తొలగించాలన్నారు. ఈకార్యక్రమంలో డయోసిస్ కమిషన్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, సభ్యులు ఫాదర్ సురేష్ పాలిమేర, బొక్కా దయాసాగర్, ల్యాదెళ్ల జాన్సన్, కొట్టే అశోక్, కళాపాల ప్రవీణ్, వెంకట స్వామి, కుర్సపల్లి డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీరమల్ల రంజిత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాదు జూబ్లీహిల్స్‌లో తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రానికి మరింతగా ఆయన సేవలు అందించాలని తెలిపారు.

తనిష్క్‌లో శ్రావణ మాస పూజలు.. వ్రతాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మహిళలకు ఎంతో ప్రత్యేకమైన శ్రావణ మాసం అని, శ్రావణంలో లక్ష్మీ అమ్మవారి పూజలు విశిష్టమని వినియోగదారులు ఆనందం తనిష్క్ లక్ష్మమని తనిష్క్ హనుమకొండలో పేర్కొన్నారు. ఒక్క కొనుగోలు మాత్రమే కాద నియ, అమ్మకాల తీరాయేత కూడా కస్టమర్స్ బాండింగ్ తనిష్క్ ప్రత్యేకమైనదని వారు అన్నారు. శ్రావణ మాసం సందర్భంగా మహిళలతో సామూహిక వ్రతాల పూజలు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ దవఖాన ఎంజీఎం ఆర్ఎంఓ డాక్టర్ రోషన్, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ ప్రముఖ సమాజ సేవకులు డాక్టర్‌హరినాథ్‌గారు, హరిప్రియలు జ్యోతి ప్రజ్వలన గావించి ఈపూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనిష్క్ నందు బంగారం అత్యంత నాణ్యమైనదిగా టాటా యొక్క ఉత్పాదనగా, ప్రజల మనోభావాలను తెలిసికొని ప్రవర్తన కలిగి ఉండటం తనిష్కకే సాధ్యమయిందని వారన్నారు. తనిష్క్ ఫ్రాంచైస్ పార్ట్నర్ యశోద నాగయ్య రావు మాట్లాడుతూ నాణ్యత నమ్మకతే ప్రాధాన్యంగా వినియోగదారుల సర్వీస్ ముఖ్యధ్యేయంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అని. ఫెస్టివల్ ఆఫ్ డైమండ్స్ సందర్భంగా పలు ఆఫర్లు ప్రకటించినట్టు ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేసారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలకి శ్రావణ పూజలు కలిసిన అనంతరం ప్రసాద వితరణ చేశారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రోషన్, డాక్టర్ ప్రియా హరినాథ్ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట మండల వెలుగు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నిమ్మల సాంబమూర్తి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండల కేంద్రంలో శనివారం వెలుగు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు పైడిమల్ల సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కొర్తపెల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మోటం రవి, కోశాధికారిగా గుండేటి కమలాకర్, ప్రచార కార్యదర్శిగా మామిడి రాజు, కార్యవర్గ సభ్యులుగా మామిడి భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరు పడతానని తెలిపారు.

క్యాబెరాన్ ఇండోర్‌లో బ్యాడ్మింటన్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ, కాజీపేట, వరంగల్ ట్రై సిటీ లలో మొట్ట మొదటి సారిగా ఇండోర్ లో బ్యాడ్మింటన్ ఎస్ఏసీ కళాశాల ఆపోజిట్ భీమారంలో ఏర్పాటు చేసామని నిర్వాహకులు అజయ్‌రెడ్డి తెలిపారు. భీమారంలోని ఎస్ఏసీ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఇండోర్‌లో బ్యాడ్మింటన్‌ను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా అజయ్‌రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ, కాజీపేట వరంగల్ ట్రైసిటీలలో ఇప్పటివరకు ఎక్కడలేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఇండోర్ బ్యాడ్మింటన్ శిక్షణను ఏర్పాటు చేశామని, దీని ద్వారా వరంగల్ నుండి క్రీడాకారులకు శిక్షణను ఇచ్చి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈఅవకాశాన్ని నగర క్రీడా అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ

నమస్తే తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

ఆదివారం ఆగస్టు 11, 2024 www.navatelangana.com

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని శనివారం న్యూ శాయంపేట కోట చెరువు వద్ద స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మొక్కలను నాటారు. ఈకార్యక్రమానికి వన మహోత్సవ డీఈ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నాటిన మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యులై నాటిన మొక్కలను కాపాడుకునే విధంగా చూసుకోవాలని, ప్రజలు విధిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ:

ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక తన కుతురుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న యువ జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో యోగి రెడ్డి మృతదేహానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, నాయకులు ఓరుగంటి సాంబయ్యతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపాన్ని ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈసందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ప్రజల సమస్యల ప్రభుత్వ ం దృష్టికి తీసుకుపోయే వారధులుగా పనిచేసే యోగి రెడ్డి ఆర్థిక ఇబ్బందులలో కొట్టుమిట్టాడుతూ కుటుంబ పోషణ భారమవుతూ తన కూతురు తాను ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. యోగిరెడ్డి దేహాన్ని కిరాయి ఇంటి వద్ద వేయనీయకుండా కనీసం బంధువులను ఆ ఇంటిలోనికి పోనీయకుండా ఇంటి యజమాన్యం చూడడం సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే విలేకరులకే ఇలా జరగడం బాధకరమన్నారు .విలేకరులందరికీ సొంత ఇల్లు నిర్మించి ఇస్తామని పాలకులు చెప్తున్నా హామీలు అమలు కావడం లేదని మండి పడ్డారు. తక్షణమే ఇల్లు లేని విలేకరులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.

జర్నలిస్టు యోగికి ప్రెస్ క్లబ్‌లో ఘన నివాళి

నవతెలంగాణ-హనుమకొండ/హనుమకొండచౌరస్తా:

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్ట్ యోగి, ఆయన కూతురు ఆద్య మృతదేహాలకు జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు. శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న తొలివెలుగు యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ యోగిరెడ్డి అలియాస్ యోగి, ఆయన కూతురు ఆద్య మృతదేహాలకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో శనివారం ఉదయం పోస్ట్ మార్టం జరిగింది. అనంతరం జర్నలిస్టుల సంరక్షణార్థం ఇరువురి మృతదేహాలను ప్రత్యేక వాహనంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఎంజీఎం మార్చురీ నుండి బయలుదేరిన వాహనం ముందు జర్నలిస్టులు జోహార్ యోగి, యోగి అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ ఎంజీఎం సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి రాజీవ్ గాంధీ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేసి నివాళులర్పించారు. అక్కడనుండి క్లబ్‌కు తీసుకువచ్చారు. యోగి, ఆద్య మృతదేహాలను చూసి నివాళులర్పించేందుకు జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ కు పెద్ద ఎత్తున చేరుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, కార్యవర్గం మొదట ఇరువురి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు జర్నలిస్టులు, బంధువులు యోగితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కంటతడి పెట్టుకున్నారు. అలాగే ఆద్య చదువుతున్న ఎస్ఎంఆర్ స్కూల్ యాజమాన్యం, టీచర్లు, కుడా మాజీ ఛైర్మన్ సుందర్ రాజు, బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి తదితరులు యోగి, ఆద్య మృతదేహాలకు నివాళులర్పించారు. వారి ఆత్మలకు శాంతికలగాలని 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం క్లబ్ నుండి ఏకశిలా పార్క్ వరకు ర్యాలీగా వెళ్లి ఇరువురి మృతదేహాలను జనగామకు తరలించారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, పిన్నా శివకుమార్, పీవీ కొండల్‌రావు, గడ్డం కేశవమూర్తి, బీఆర్ లెనిన్, వల్లాల వెంకటరమణ, గాడిపెల్లి మధు, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, కేకే, మస్కపురి సుధాకర్, శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్, దుర్గాప్రసాద్, వేణు, రంజిత్, అశోక్, గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, అల్లం రాజేశ్ వర్మ, పొడిశెట్టి విష్ణువర్ధన్, వలిశెట్టి సుధాకర్, సంపెట సుధాకర్, వరప్రసాద్, అంజి, దిలీప్, సంజీవ్, రాజు, వేణుగోపాల్, తదితరులు, యూనియన్ల నేతలు, ప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ అగ్రగామి



ఘనంగా యూటీఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-సుబేదారి

విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ అగ్రస్థానమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు ఆవారి శ్రీనివాస్ అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో యూటీఎఫ్ ఏర్పడి నేటికి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూటీఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవారి శ్రీనివాస్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వతేదీన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా యూటీఎఫ్ ఆవిర్భవించిందన్నారు. ఆనాటి నుండి అనేక ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేసిందని, అనేక జీవోలు సాధించిందన్నారు. రాష్ట్రంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం చేసిన ఘనత యూటీఎఫ్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బద్దం వెంకటరెడ్డి మాట్లాడుతూ అప్రెంటిస్ రద్దు విషయంలో, అప్రెంటిస్ టీచర్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధనలో, 2009లో ఉపాధ్యాయులకు మెరుగైన పీఆర్సీ రావడానికి, ఉపాధ్యాయులకు భారీగా బదిలీలు, పదోన్నతులు సాధించడంలో ఇంకా అనేక సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ది క్రియాశీలక పాత్ర అని అన్నారు. ఆటు ఆంధ్రప్రదేశ్ లో ఏపీ యూటీఎఫ్‌గా, తెలంగాణలో టీఎస్ యూటీఎఫ్ గా ఏర్పడి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఈసమావేశంలో టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు పెండం రాజు, సుజన్ ప్రసాద్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు గుండు కర్ణాకర్, కె.మోజెస్, టీటీ సత్యనారాయణ, పాక శ్రీనివాస్, భాస్కర్‌రావు, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తా..

టీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి రాజ్ కుమార్

నవతెలంగాణ-శాయంపేట

చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి వల్లకటి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో శనివారం సొసైటీ మాజీ చైర్మన్ బాసాని చంద్రప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. టీఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రామ శ్రీనివాస్ 50 వేల సభ్యత్వాలతో టీఆర్‌పీఎస్ సంఘాన్ని పటిష్టం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరపడం వల్ల నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున కుల బాంధవుల శాశ్వత భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని, 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులకు పెన్షన్లు అందజేస్తానని, టెక్స్‌టైల్‌పార్క్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేటట్లు కృషి చేస్తానని, పేద, అనాథ చేనేత కార్మికుల పిల్లలకు ఉచిత వసతి, విద్య సౌకర్యం కల్పిస్తానని, చేనేత సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. చేనేత, మరమగ్గాల సబ్సిడీ కోసం, రుణాల కోసం కృషి చేస్తానని, పద్మశాలి యువతకు ఉచిత చేనేత, రాజకీయ శిక్షణ ఇప్పిస్తానన్నారు. ఈనెల 18న జరిగే ఎన్నికలలో మగ్గం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాజీ చైర్మన్ చంద్ర ప్రకాష్ చేనేత వస్త్రాలతో సత్కరించారు. ఈసమావేశంలో వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బాల్నే శరత్ బాబు, చందా మల్లయ్య సుధాకర్, ఆడక్ కమిటీ సభ్యులు బాలరాజు, సొసైటీ చైర్మన్ మాడిది శంకర లింగం, డైరెక్టర్ బూర లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, కార్మికులు, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే గండ్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు..

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి ఎమ్మెల్యేగా పదేళ్లు అధికారాన్ని అనుభవించి ఓటమి తర్వాత సొంత కార్యకర్తలను కలిసి భరోసా ఇవ్వలేని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఎనిమిది నెలల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని, సంక్షేమ పథకాలు అందజేస్తుందని, మాజీ ఎమ్మెల్యే గండ్ర కళ్లు ఉండి కూడా చూడలేకపోతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ ప్రకటించి నాలుగు విడతలుగా మాఫీ చేయడంతో కేవలం వడ్డీకే సరిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.లక్ష, రూ.1,50,000 రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. రుణమాఫీలో సాంకేతిక సమస్యలు ఉన్న వారికి సైతం పరిష్కారం చేస్తుంటే అవగాహన లేకుండా మాజీ ఎమ్మెల్యే మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని కార్పొరేట్ వ్యవసాయానికి, బడా భూస్వాములకు అందజేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం అమలుపై రైతులతో అభిప్రాయ సేకరణ తీసుకొని విధి విధానాలు ఖరారు చేస్తున్న సమయంలో పథకం ఎత్తివేసే కుట్ర జరుగుతుందని అనడం హాస్యాస్పదమన్నారు. ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ఉండడమే ఎమ్మెల్యే సత్యనారాయణరావు ఎజెండా అని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, ప్రసాదరెడ్డి, రాజిరెడ్డి, రాజు, కుమారస్వామి, చిరంజీవి, జగన్, రవీందర్, రాజయ్య, వీరన్నలు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ నుండి మంద సురేష్ సస్పెన్షన్..

నవతెలంగాణ -శాయంపేట

మండలంలోని పెద్దకోడేపాక గ్రామానికి చెందిన మంద సురేష్‌ను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ నియమ నిబంధనలకు విరుద్ధంగా, వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు సంఘం నుండిసురేష్‌ను తొలగిస్తున్నట్లు తెలిపారు..



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి..

నవతెలంగాణ-ధర్మసాగర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన గుంజాల మల్లారెడ్డి (60) అతని బావమరిది అదే గ్రామానికి చెందిన సారంపెల్లి అమరేందర్‌రెడ్డి (40) ఇరువురు కలిసి సారంపల్లి అమరేందర్ రెడ్డి ద్విచక్ర వాహనంపై ధర్మసాగర్ వైపు వెళ్తుండగా జానకీపురం గ్రామం వద్ద గల ఎస్సీ కాలనీ వచ్చేసరికి ఎదురుగా టీఎస్ 15 యూసీ 9459 నెంబర్ గల టిప్పర్ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అమరేందర్‌రెడ్డి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టగా అమరేందర్‌రెడ్డి, మల్లారెడ్డిలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై మల్లారెడ్డి కుమారుడు గుంజాల రామారెడ్డి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ..

నవతెలంగాణ-వేలేరు:



వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామానికి చెందిన గంగపురం మహేష్, లేకుంట్ల భద్రయ్య, జక్కుల ఐలమ్మలు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోరల అజయ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బొజ్జ రవీందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బాల్నే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి సంపత్, వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని నిబంధనల పేరుతో నిలిపివేయడం సరికాదు

నవతెలంగాణ-దామెర

రైతుల రుణమాఫీపై బీజేపీ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా బీజేపీ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం శనివారం దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు అధ్యక్షతన జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు హాజరై మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారని, బ్యాంకు అధికారులు వ్యవసాయ అధికారులు వివిధ కారణాలతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేయడం వల్ల చిన్న చిన్న తప్పులను పెద్దదిగా చూపెడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన రుణమాఫీ వారి ఖాతాలో జమ కాకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీనికి ప్రత్యేక అధికారులను నియమించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించి ఆంక్షల పేరుతో పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మోసం చేయడంతో బాధిత రైతుల పక్షాన అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రావు పద్మ, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు, గురజాల శ్రీరామ్ రెడ్డి, గంకిడి బుచ్చిరెడ్డి, వేల్పుల రాజకుమార్, కొమ్మిడి మహేందర్ రెడ్డి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..

ద్విచక్రవాహనం స్వాధీనం..

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాజొద్దీన్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని పెద్దకోడేపాక గ్రామ శివారులో శనివారం పరకాల ఎక్సైజ్ పోలీసులు రూట్ వాచ్ నిర్వహిస్తుండగా, గంగిరేణిగూడెం నుండి పెద్దకోడేపాకకు ద్విచక్ర వాహనంపై వస్తున్న గుగులోతు అనిల్ తనిఖీ చేయగా 20 లీటర్ల నాటుసారా లభ్యం కావడంతో, నాటుసారా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాజేష్ అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తాజొద్దీన్ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై సులోచన, కానిస్టేబుల్ అఖిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల అధ్యక్షునిగా కిష్టయ్య ఎన్నిక

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల పేరెంట్స్ కమిటీ నూతన అధ్యక్షునిగా సాతిరి కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సమావేశంలో దామెర గ్రామానికి చెందిన, వార్త రిపోర్టర్ సాతిరి కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కిష్టయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు సంబంధించిన అన్ని సమస్యలను, విద్యార్థుల సమస్యలను అధికారి తెలుసుకుని, పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నిస్తానన్నారు.

ఏకశిలా పార్కులో స్వచ్ఛభారత్ కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి

ఏకశిలా పార్క్‌లో ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. వాకర్స్ సుమారు 100 మంది పార్కులోని వాకింగ్ ట్రాక్, పార్కులోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి మాట్లాడుతూ వాకర్స్ కమిటీ తీర్మానం మేరకు ప్రతి నెల రెండవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మన ఇంటి శుభ్రత వలె మన ఇంటి పరిసరాలు, వీధులు, అనేక పార్కులు,మనం సంచరించే పరిసరాలన్నీ శుభ్రంగా ఉండునట్టు చూసుకోవాలన్నారు. ప్రస్తుత వానాకాలం కనుక మన పరిసరాల్లో ఎక్కడ నీరు నిలవకుండా జాగ్రత్త వహించి దోమలు,ఇతర కీటకాల వల్ల మనం అంటు వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండుటకు ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్ , గౌరవ అధ్యక్షులు దాద దశరథ రామ్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పడాల సోమయ్య , కోశాధికారి సుంచికాల రవీందర్‌రావు, వాకర్స్ కమిటీ సభ్యులు మాధవరావు మల్లారెడ్డి, బిల్లా రాజిరెడ్డి, వెంగళ నరసయ్య, కొమ్ముల బాబు, బొల్లెపల్లి సారయ్య, మనోహర్, ఉపేందర్, సీమానాయక్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.





బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ అన్నారు. కాటారం మండలం లోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన తోట బాణమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతిచెందాడు. శనివారం బాధితురాలు కుటుంబాన్ని ఆయన పర మర్శించి అధైర్య పడొద్దని,అన్నివిధాలా అండగా ఉంటామని ఓదార్చారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ



నవతెలంగాణ-చిట్యాల

తల్లి తండ్రి లేని గిరిజన అనాధ పిల్లల కోసంఇల్లు నిర్మించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం, పాసిగడ్డ తాండ గ్రామానికి చెందిన భూక్య వసంత భర్త భూక్య సురేష్ గత ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. అప్పటి నుండి వారి నలుగురు పిల్లలు అనాధలుగా మారారు. దీంతో పలువురు మానవతా దక్పథంతో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల వారి పాత ఇల్లు కూడా వర్షాల వల్ల కూలిపోయింది. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఫౌండేషన్ ద్వారా అనాధ పిల్లలకు ఇల్లు కటిస్తానని భరోసా కల్పించారు. ఈమేరకు ఇల్లు కట్టించడానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చిట్యాల మం డల ఇన్‌చార్జి లౌడియ రాజునాయక్, ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, డైరెక్టర్ శీలం అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టు మృతి పట్ల టీఎస్‌జేయూ సంతాపం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వరంగల్ తొలి వెలుగు ఛానల్ స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న గెట్టు కొప్పుల యుగెందర్ రెడ్డి,కూతురు ఆధ్యరెడ్డికి ఉరి వేసి తను ఆత్మహత్య చేసుకోవడంతో ఎన్‌యుజె(ఐ) అనుబంధ సంఘం టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. శనివారం భూపాలపల్లి కాకతీయ ప్రెస్ క్లబ్ లో టీఎస్‌జేయూ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్, జర్నలిస్టు మిత్రులు బండారి రాజు, దొమ్మాటి రవి, బండ మోహన్,గుర్రం సంపత్ గౌడ్, జలిగపు రాజు, కనుకుల దేవేందర్,సీనియర్ జర్నలిస్ట్ తాళ్ళపల్లి సమ్మయ్య గౌడ్, వడ్లూరి సతీష్,రాపర్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయ కార్యాలయంలో వేలం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో వివిధ కేటగిరీలకు సంబంధించి సీల్డ్ టెండర్ కం వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ మారుతి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాలేశ్వరం దేవస్థానం వద్ద 1- 10 -2024 నుండి30-09-2025 వరకు స్వీట్ హౌస్, సులబ్ కాంప్లెక్స్ నడుపుకునే హక్కు, పాదరక్షలు, బ్యాగులు, లగేజీ భద్రపరుచుకునే హక్కు, ఫోటోలు,చరిత్ర పుస్తకాలు అమ్ముకొనుటకు, భక్తుల ఫోటోలు తీసుకునే హక్కుల కోసం ఈనెల 21న 10 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు డిపాజిట్ చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలని వెల్లడించారు. ఈనెల 20న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. వివరాలకు 9441611455, 9959766587లో సంప్రదించాలని సూచించారు.

సర్దార్ జయంతిని జయప్రదం చేయాలి

జయంతి నిర్వహణ కమిటీ నాయకులు గాజర్ల అశోక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను విజయవంతం చేయా లని నిర్వహణ కమిటీ నాయకులు గాజర్ల అశోక్ పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర కళాశాలలో సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని కుల సంఘాల జిల్లా, పట్టణ నాయకులు హాజరై అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న నాడు బహుజనులను ఐక్యం చేసి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం ఉద్యమించారని కొనియాడారు. ఆయన పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని బహుజ నులంత ఐక్యంగా తమ సమస్యలపై ఉద్యమించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 18న జరగనున్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు అన్ని కుల సంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని కుల సంఘాల జిల్లా , పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వద్ద పెరుగుతున్న వరద

ఔట్‌ఫ్లో 3,41,350 క్యూసెక్కులు



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పెరగుతోంది. దీంతో మేడిగడ్డ బ్యారేజ్‌కి 3లక్షల41వేల 350 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదేస్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో పదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవాహం కొనసాగుతుంది.

పెట్టుబడి సాయం లేనట్లేనా ?

- ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా
- అందని రైతు భరోసా
- విధివిధానాలు ఖరారు చేయని ప్రభుత్వం
- ఆందోళన చెందుతున్న రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం సీజన్ ఆరంభమై రెండు నెలలు గడుస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందించడంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రైతు లు ఆందోళన చెందుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. గత యాసంగి సీజన్‌లో పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేల చొప్పున సాయం అం దించారు. వర్షాకాలం సీజన్ లో మార్పులు చేసి సాగు చేసే భూములను లెక్కించి సాయం అందిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అలాగే బడ్జెట్ సమా వేశాల్లో చర్చించి ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా అందించాలనే నిర్ణయం తీసు కుంటామని ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. శాసనసభ సమా వేశాలు ముగిసి పోయినా పెట్టుబడి సాయంపై ఎలాంటి స్పందన లేదు. గతంలో మండలంలో 9,560 మంది రైతులు ఉండగా 8,150 మందికి రూ.6,83,99,841 కోట్ల సాయం అందించారు. గతంలో ఎన్ని ఎకరాలు ఉన్నా రైతుబంధు అందించారు. తాము మాత్రం పక్కాగా వ్యవసాయ భూములు అందు లోను పరిమితిని విధించి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఇప్పటి వరకు రైతుభరోసా అంశంపై ఎలాంటి చర్చ లేకపోయింది. రుణమాఫీ రెండో విడత అమలు చేయగా, మూడో విడత మాఫీ సొమ్ము కోసం రైతులు నిరీక్షిస్తున్నారు. రైతుభరోసాపై ప్రభుత్వం ప్రకటిస్తే తప్ప తాము ఏమి చేయలేమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు, ట్రాక్టర్ల అద్దె కోసం ఇప్పటి వరకు ఖర్చు చేసినా కలుపు ఇతర పనుల కోసం డబ్బులు అవసరమని రైతులు అంటున్నారు. పెట్టుబడి సాయం త్వరగా అందించాలని కోరుతున్నారు.

నిధులు విడుదల చేయాలి : సమ్మయ్య రైతు

రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు విడుదల చెయాలి.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7,500 చొప్పున ఈ సీజన్ నుంచే రైతుల ఖాతాల్లో జమ చేయాలి.చిన్న,సన్నకారు రైతులు ఎంతోమంది సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7500 చొప్పున ఈ సీజన్ నుంచే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. చిన్న సన్నకారు రైతులు ఎంతో మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

అక్కల బాపు యాదవ్ రైతు సంఘం నాయకుడు

గంజాయి స్వాధీనం.. నలుగురి అరెస్ట్



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

గంజాయి విక్రయిస్తున్న యువకుడితో పాటు కొనుగోలు చేస్తున్న మరో ముగ్గురిని కాటారం మండల కేంద్రం సమీపంలోని చింతకాని క్రాస్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై మ్యాక అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం గంజాయి సరఫరా చేస్తున్నారనే సమాచారం మేరకు చింతకాని క్రాస్ వద్ద పోలీసులు రెక్కి నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగం పేటకు చెందిన బొంతల రమేశ్ అనే యువకుడు ద్విచ క్రవహనంపై గంజాయి తీసుకువచ్చి భూపాలపల్లికి చెందిన సాదు వినయ్, కొయ్యూర్‌కు చెందిన లకావత్ రాహుల్ అలియాస్ బొడ్డేశ్, కాటారంకు చెందిన జాడి గణేశ్ అనే యువకులకు అప్పగించాడు. ఈ క్రమంలో పోలీసులు గంజా యితో పాటు యువకులను అక్కడికక్కడే చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి 1.4 కేజీల గంజాయిని స్వాధీనపర్చుకొని నలుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితుల నుంచి రెండు ద్వి చక్రవాహనాలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లుగా తెలిపారు. మహారాష్ట్రకు చెందిన గుర్తు తెలియని వ్యక్తి వద్ద రూ.28 వేలకు గంజాయి కొనుగోలు చేసినట్లు విక్రయదారుడు రమేశ్ అనే వ్యక్తి ఒప్పుకున్నట్లు ఎస్సై వివరించారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఎస్సైతో పాటు కానిస్టేబుళ్లు హరికుమార్, జంపన్న, సాంబశివ రావు, శ్రీనివాస్, రఘు, లవన్, లక్ష్మిరాజం, హెూంగార్డు తిరుపతి ఉన్నారు.



విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-మల్హర్ రావు

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో శనిమల వెంకట్ రెడ్డి (36) అనే రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొయ్యూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.స్థానికుల,కుటుంబ సభ్యుల పూర్తి కథనం ప్రకారం వెంకట్ రెడ్డి శనివారం ఉదయం ఇంటివద్ద ఉన్న మోటార్ స్టాటర్ డబ్బకు మరమ్మతులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. వెంకట్‌రెడ్డి అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

అవయవ దానం చేసి ఇతరుల ప్రాణాలు రక్షించాలి

- కంటి అవయవదాన జాక్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమాజంలో ప్రతి ఒక్కరూ అవయవ దానం చేసి, పదిమంది ప్రాణాలను కాపాడాలని కంటి అవయవదాన జాక్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. శనివారం జాయింట్ ఆర్గనైజేషన్ ఫర్ ఐ, ఆర్గాన్ డొనేషన్ ప్రమోటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తేజస్విని గాంధీ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు గాంధీ కళాశాల విద్యార్థులతో అవయవ దానంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేత్రదానం చేసి ఇతరులకు చూపునిచ్చినవారు దైవ సమానులను, అవకాశమున్న ప్రతి ఒక్కరు నేత్రదానం చేయాలని సూచించారు. అవయవ దానం శరీర దానం పై అవగాహన కల్పించారు. అనంతరం అవయవ దాన అంగీకార పత్రాన్ని అందజేసే, అవయవ దానం చేసిన అయితారీష్ రెడ్డి తల్లి, సోదరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ఆర్గనైజేషన్ ఫర్ ఐ, ఆర్గాన్ డొనేషన్ ప్రమోటర్ అసోసియేషన్ నాయకులు ఈరగంజి ఈశ్వరలింగం , కామెడీ సతీష్ రెడ్డి, జిల్లా ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ శ డాక్టర్ ఉమాదేవి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, గాంధీ కళాశాల ప్రిన్సిపల్ బిల్లా రాజిరెడ్డి, గతంలోనే అవయవ దానం చేసిన అయిత హరీష్ రెడ్డి తల్లీ, సోదరి రజిత జన విజ్ఞాన వేదిక కార్యదర్శి సాంబయ్య, జేఏసీ కన్వీనర్ చంద్రమౌళి, తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు సంజీవరావు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



చేపల వేటకు వెళ్లి విద్యార్థి మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మాల్యాల దేవేందర్ (15) అనే విద్యార్థి మృతిచెందిన సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ సిఆర్ నగర్‌లో చోటుచేసుకుంది. స్థానికుల పూర్తి కథనం ప్రకారం శనివారం పాఠశాలకు సెలవు కావడంతో దేవేందర్ తన ఐదుగురు స్నేహితులతో కలిసి మల్హర్‌రావు మండలంలోని మల్లంపల్లి గ్రామపరిదిలోని బొగ్గులవాగు బండలమడుగులో గాళాలతో చేపలు వేటకు వెళ్లినట్లుగా తెలిపారు. గాళాలు వేస్తున్న క్రమంలో వాగులో కాలుజారీ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి అక్కడికక్కడే మృతి చెందినట్లుగా,బాలుడు మృతితో బాంబులగడ్డలో విషాధచాయలు అలుముకున్నాయి. కాగా దేవేందర్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.

చెక్ డ్యాంపై వరదనీటిలో జారీ పడిన ద్విచక్ర వాహనం

- చాకచాక్యంగా రక్షించిన స్థానికులు
- తృటిలో తప్పిన ప్రాణాపాయం



నవతెలంగాణ-గార్ల

మండలంలోని రాంపురం సమీపంలో ఉన్న పాకాల చెక్ డ్యాంపై వరద నీటిలో ద్విచక్ర వాహనం జారీ పడి ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో సురక్షితంగా బయటపడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంపురం గ్రామం నుండి ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై గార్ల వైపు వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఉన్న చెక్ డ్యాంను దాటేందుకు ప్రయత్నించారు. వరదనీటి ప్రవాహంలో ద్విచక్ర వాహనం జారీ పడటంతో వెంటనే గమనించిన స్థానికులు ఇద్దరు వ్యక్తులను, ద్విచక్ర వాహనాన్ని కాపాడడంతో ద్విచక్ర వాహన దారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో ఇదే రీతిలో ద్విచక్ర వాహనం వరదనీటి లో కొట్టుకుని పోయి ఇల్లందుకు చెందిన వ్యక్తి మృతిచెందాడు. అనేక దశాబ్దాలుగా తక్కువ ఎత్తులో ఉన్న చెక్ డ్యాం పై భారీగా వరదనీరు ప్రవహించడంతో ఈ ప్రాంత ప్రజలకు సుమారుగా మూడు నెలల పాటు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. అయినా పాలకులకు చీమ కుట్టిన్నట్లు కూడా లేదని పలువురు రాజకీయ పార్టీలు పాలకుల తీరు పట్ల మండిపడుతున్నారు. ప్రాణాలు పోతున్న చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంకు మాత్రం ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



గిరిజన హక్కులపై దాడులు ఆపాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రజనీకాంత్

నవతెలంగాణ-చిట్యాల

గిరిజన హక్కులపై ప్రభుత్వ దాడులు ఆపాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు. ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ లో రైతులతో నిరసన శనివారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన గిరిజన హక్కులపై ప్రభుత్వాలు దాడి చేస్తూ గిరిజనులకు రక్షణ లేకుండా రక్షణ కవచంగా ఉన్న ఐదు, ఆరు షెడ్యూల్ను బలహీనపరిచి అటవీ సంపద అటవీ హక్కుల చట్టం అమలు చేయడం లేదన్నారు. అటవీ సంపద అంతా ఖనిజ వనరులు కూడా స్వదేశీ విదేశీ కంపెనీలు తన అధీనంలో చేసుకుని, గిరిజనులు, అడవి నుంచి స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతున్నాయన్నారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం కపట ప్రేమను గిరిజనులపై ఉసిగొలిపి భూమి నుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం ఆపాలని, తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2016 నుండి గిరిజనులకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో గిరిజనుల హక్కుల కోసం పోరాటాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మోత్కూరి రాయకొమరు, కుమారు, జంబుల అశోక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ సవరించాలి : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-చిట్యాల

కేంద్ర బడ్జెట్ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు అను కూలంగా పాలన కొనసాగిస్తున్నారని విమర్శిం చారు. దేశంలో కార్మికులు పోరాటం ద్వారా సాధి స్తున్న కార్మిక హక్కులను చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకు రావడం దుర్మార్గమని వాటిని రద్దు చేయాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సైతం ప్రజలకు కార్మికులకు రైతులకు అనుకూలంగా లేనందున బడ్జెట్ సవరించి రైతాంగానికి వ్యవసాయ కూలీలకు కార్మికులకు ప్రజానీకానికి లాభం చేకూరేలా అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం విదేశీ కార్పొరేట్లకు ఐదు శాతం పన్ను రాయితీ కల్పించడం దుర్మార్గమని అన్నారు. దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. బహుళ జాతి కం పెనీలైన సిన్జెంటా బేర్ అమెజాన్ తదితర కంపెనీలతో ఐసిఏఆర్ ఒప్పందం చేసుకోవడం దుర్మార్గమన్నారు. ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు మద్దతుధర చట్టం చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటు పరం చేయొద్దని అన్నారు. మెతుకురి రాయకూరు కుమార్, జంబుల అశోక్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానానికి ముందుకు రావాలి

తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ-మహబూబాబాద్

అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, దేశంలోనే అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలపడానికి కృషి చేసిన సంస్థలకు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందనలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అవయవ దానంపై ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, శరీర అవయవ దానం విషయంలో వివిధ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర నేత్ర అవయవ శరీర దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. కాగా వివరాలు తెలుసుకొని ఆయన సానుకూలంగా స్పందించారు.



కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నే వెంకట మల్లయ్య

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కల్లుగీతా కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నే వెంకటమల్లయ్య డిమాండ్ చేశారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర నియోజకవర్గానికి శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని శివునిపల్లి గ్రామంలో సంఘ భవనంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని, జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్యతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వెంకట మల్లయ్య మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2 న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుంచి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతీ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని అన్నారు. గత ప్రభుత్వం భూమి కొనుగోలు పథకంలో 439 సొసైటీలకు 5 ఎకరాల చొప్పున భూములు ఇచ్చారని, జీఓ 560 ప్రకారం ప్రభుత్వ స్థలం ఉన్నచోట కొన్ని సొసైటీలకు పట్టాలిచ్చారని గుర్తుచేశారు. కాగా స్థలాలన్నిటిని, ఆధీనంలోకి తీసుకొని చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. గ్రామాల్లో స్థలాలున్న చోట 5 ఎకరాల చొప్పున సొసైటీకి భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ పేరిట తాటి, ఈత చెట్లను ధ్వంసం చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్నారు. 5లక్షల కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, మండల కార్యదర్శి సట్ల రాజు, శివుని పల్లి అధ్యక్షులు వంగ శ్రీనివాస్, పులి స్వామి, తాళ్లపల్లి తిరుపతి, బత్తిని సత్యనారాయణ, ఆకుల ఎల్లాగౌడ్ , బత్తిని శ్రీను, తాళ్లపల్లి బాబు, లక్ష్మణమూర్తి, కత్తి శ్రీనివాస్, మాచర్ల భిక్షపతి, వంగ సురేష్, సట్ల యాదగిరి, మంతపురం అంజయ్య, వంగరాజు, పల్లె అశోక్, వంగ ఎల్లయ్య వంగ తిరుపతి, గట్టు వెంకటయ్య పులి శ్రీను, గట్టు ఉప్పలయ్య, దూసరి అబ్బయ్య, బత్తిని అబ్బసైదులు, బత్తిని సుధాకర్, మాచర్ల సారయ్య, రామగోని సతీష్, పల్లె లక్ష్మీనారాయణ, వీరగోని ఎల్లయ్య, సట్ల యాకయ్య, మంతపురం సోమయ్య, ఇల్లందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ మండల అధ్యక్షుడిగా మారేపల్లి ప్రసాద్ ఎంపిక

నవతెలంగాణ -స్టేషన్ ఘనపూర్



షూటిగ్ బాల్ క్రీడా మండల అధ్యక్షుడిగా డివిజన్ కేంద్రానికి చెందిన మారేపల్లి ప్రసాద్ ఎంపికయ్యారు. డివిజన్ కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు చందర్, ఉపాధ్యక్షులుగా ఒగ్గు రాజు, కదారి క్రాంతి, కో కార్యదర్శిగా చింతకింది సుధాకర్, ఎండి సఫీర్, కోశాధికారిగా బూర్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా రాజారపు మహేందర్, ఎదునూరి రాజు, ఆకారపు అశోక్‌లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్షులు ఇనుగాల యుగేంధర్‌రెడ్డి, చైర్మన్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి సేవ చేసే స్థాయికి పద్మశాలీలు ఎదగాలి

ఎస్సై నవీన్‌కు సన్మానం..



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి పద్మశాలీలు ఎదగాలని సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది క్రిష్ణమూర్తి, నియోజక వర్గ జాతీయ ఐక్యవేదిక ఇంచార్జీ గజ్జల దామోదర్‌లు పిలుపునిచ్చారు. చిల్పూర్ మండలం నూతన ఎస్సైగా విధుల్లో చేరిన నవీన్ ను శనివారం పద్మశాలి సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. కష్టపడి ఉన్నతస్థాయిలో ఉన్న ఎస్సైని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బండ రాజ్ కుమార్, తుడి శ్రీధర్, పేరాల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం




నవతెలంగాణ- లింగాల గణపురం

మండలంలోని కిష్టగుడెం గ్రామానికి చెందిన మల్లెపూల బుచ్చయ్య గుండెపోటు తో మరణించారు.శనివారం లింగాల గణపురం జడ్పీటీసీ కాంటెస్టెడ్ అండ్ దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయంగా రూ.3వేలు అందించారు. కుటుంబానికి భరోసా ఇచ్చి అన్ని విధాలు ఆదుకుంటానని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల గణపురం మండల కాంగ్రెస్ ఇంఛార్జి బూడిద సదానందం గౌడ్, తెలంగాణ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ నర్సయ్య , తాటిపాముల రమేష్ గౌడ్ , చొక్కా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నబోయిన శ్రీను , చెప్పాలా తిరుమల్ రెడ్డి, తల్ల సుధాకర్ రెడ్డి , గంగిడి లక్ష్మారెడ్డి , రాంరెడ్డి ఐలేని నర్సిరెడ్డి , ఐలేని అశోక్ రెడ్డి, కొండబోయిన నర్సయ్య , వరికల ప్రభాకర్, మబ్బు కుమార్, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి రా జపోచయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కూరు భాస్కర్, నాయకులు మడికొండ రాజు, ఎకెళ్లి మల్లేష్, నాగరాజు లు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.రెండువేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట సమ్మిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు పోరండ్ల చరణ్, పీఏసీఎస్ డైరెక్టర్ బొమ్మెన రమేష్, మాజీ వార్డు సభ్యులు రాజేందర్, వనమ్మ రవి, రాజయ్య, శ్రీనివాస్, విజయ్‌లు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, రూ.3 వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు.

ఘనంగా అమృతం జయంతి వేడుకలు

నవతెలంగాణ- లింగాలగణపురం



మండలం కేంద్రంలోని స్టేషన్‌ఘన్‌పూర్‌నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా భర్త సింగపురం అమృతం జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి జిల్లా నాయకులు, దీప్తి గ్రూప్స్ చైర్మన్ గౌరవ పోరెడ్డిమల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వీట్లు, పండ్లు, పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో లింగాలగణపురం కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బూడిద సదానందం గౌడ్, తెలంగాణ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల నర్సయ్య , చొక్క రెడ్డి, తిరుమల్ రెడీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింగ రమేష్, ఓబీసీ సెల్ అధ్యక్షులు బండా రమేష్, మాజీ ఎంపీటీసీలు రజిత, ఉపేందర్ గౌడ్, రమేష్ గౌడ్ , సమ్మయ్య మబ్బు కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల అభివృద్ధే తన బాధ్యత..



ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ- స్టేషన్ ఘనపూర్

నియోజక వర్గ ప్రజలు తనకు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారని నియోజక వర్గ ప్రజల అభివృద్ధి తన బాధ్యత అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో దుర్గమాత ఆలయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ గ్రామంలో దుర్గామాత ఆలయ ఏర్పాటు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. ప్రజాభివృద్ధిలో తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు. తనపై దుష్ప్రచారం చేసే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. ఎవరికైనా పలుకుబడి, పరిచయాలు ఉంటే ప్రజలకు మేలు కలుగుతుందని, నియోజక వర్గ అభివృద్ధి జరుగుతుందంటే తానేందుకు ఆటంకపడతానన్నారు. తనకెప్పుడూ ఎవ్వరిపై కోపం లేదని స్పష్టత ఇచ్చారు. తనకు ఓటేసి గెలిపించిన ప్రజలకు ప్రతీ అభివృద్ధి పని కోసం, అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నదని, చేసే బాధ్యత తనకు ఉందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన నాయకులు గుర్రపు రాజయ్య అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో బొమ్మిశెట్టి బాలరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, గడ్డమీది సురేష్, మల్లారెడ్డి, షకీల్, కర్ణాకర్ రెడ్డి, గుగులోత్ రాజు, గొంగిడి క్రిష్ణమూర్తి, కావటి రాజు, భైరి సత్యనారాయణ, వల్లపు కనుకయ్య, కర్ణాకర్, బాపు రాజు, సురేష్, సాంబరాజు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్రనాయక్‌లతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో ఉన్న పెవిలియన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు గ్రౌండ్ ను పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. వేడుకలకు వచ్చే వారికి త్రాగునీరు అందించాలన్నారు.స్టేజి ఏర్పాట్లు, రోడ్లు భవనాల శాఖ పర్యవేక్షించాలని, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దేశభక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను, స్టాల్స్ ఏర్పాటు చేయాలని డీఆర్‌డీవోకు సూచించారు. విఐపి, స్వాతంత్ర సమరయోధులను కార్యక్రమానికి అతిథులుగా ఆహ్వానించాలన్నారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రూపొందిస్తున్న ప్రసంగంను ముఖ్య ప్రణాళిక అధికారి తో పాటు డిపీఆర్‌ఓ సంయుక్తంగా రూపొందించాలన్నారు. ప్రశంసా పత్రాల కొరకు ప్రతి శాఖ నుండి ముగ్గురి పేర్లను ఎంపిక చేసి అందచేయాలన్నారు. 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఉద్యోగస్తులు అందరికీ జిల్లా, మండల స్థాయిలోనూ క్రీడలు నిర్వహిస్తామని అదేవిధంగా పోలీసు శాఖ ఉద్యోగులకు, పాత్రికేయులకు కూడా క్రీడలు నిర్వహిస్తామన్నారు. అధికారులందరూ తమ కార్యాలయాలలో 15వ తేదీ ఉదయం ఎనిమిది గంటలలోగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించుకోవాలన్నారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు ఎట్ హోం కార్యకమం నిర్వహిస్తున్నందున ఉద్యోగస్తులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ విద్య ప్రవేశాలలో స్థానికత నిర్ణయించే జీవో నెం. 33 వెనక్కి తీసుకోవాలి



ఎస్ఎఫ్ఐ మండల కమిటీ

నవతెలంగాణ-జనగామ

మెడికల్ విద్యాప్రదేశాలలో స్థానికత నిర్ణయించి జీవో 33ను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగానీ సుమా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో సుమ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మెడికల్ ప్రవేశాలకు (ఎంబిబిఎస్ బిడిఎస్)లో స్థానికత నిర్ణయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవోనెం33 తీసుకునివచ్చారని, దీనివలన తెలంగాణ విద్యార్థులు కూడా తమ స్థానికత కోల్పోయో అవకాశం ఉందన్నారు. తెలంగాణ విద్యార్థులకు కూడా ఇతర రాష్ట్రాలో 9, 12 తరగతులు చదువుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ జీవోవలన తెలంగాణ విద్యార్థులు కూడా స్థానికేతరులుగా మారే ప్రమాదం ఉందన్నారు. గతంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 6-నుండి 12 వరకు 7 ఎండ్ల కాలంలో ఎదైనా 4 అకడమిక్ ఇయర్స్ చదివి ఉంటే స్థానికులు అని నిర్ణయించిందని గుర్తు చేశారు. . ప్రస్తుతం ప్రభుత్వం 9 నుంచి 12 వరకు చదివి ఉంటే స్థానికులు అని చెబుతుంది. దీనివల్లన తెలంగాణ రాష్ట్రంలో స్థానికత అంశంలో ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడకు వచ్చిన వారు కూడా స్థానిక కోటా పొందుతారన్నారు. .దీంతో స్థానికులకు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. మెడికల్ విద్య ప్రవేశాలలో కూడా ఉద్యోగ నియామకాలు కోసం తీసుకుంటున్న స్థానికతనే (1 నుండి 07 తరగతి)పాఠశాల విద్యను ప్రమాణికంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.. ఈ సవరణలు చేసి జీవో తీసుకొని రావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు. .అన్నిరకాల ప్రవేశాలకు స్థానికతకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్యా, మురళి, శ్రీనాథ్, రాజేష్ పవన్ కల్యాణి మేఘన తదితరులు పాల్గొన్నారు..

ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి యూటీఎఫ్..

స్వర్ణోత్సవాల సంబరాల్లో ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జనగామ



ఉపాధ్యాయ ఉద్యమానికి దిక్సూచి యూటీఎఫ్ అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం ముందు సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అభ్యుదయ, శాస్త్రీయ దక్పథంతో ఉద్యమ స్ఫూర్తి తో పనిచేస్తూ, నిరంతరం ఉపాధ్యాయ విద్యారంగ సమస్య ల పరిష్కారం కోసమే ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందన్నారు. 1974 ఆగష్టు 10 న ఆవిర్భవించిన యూటీఎఫ్‌కు50 సంవత్సరాలు పూర్తయి 51 వ వసంతంలోకి అడుగిడుతున్న సమయాన స్వర్ణోత్సవాలు జరుపుకోవడం ,గొప్ప విషయమన్నారు. అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కృష్ణ, వివిధ మండలాల బాధ్యులు శ్రీనివాస్, కృష్ణమూర్తి, కనకయ్య, గోవర్ధన్‌రెడ్డి, నాగరాజు, రవీందర్, మహేష్, ఉప్పలయ్య నవీన్, నర్సింహులు, వీర్యా నాయక్, నర్సింహులు, రాజ మల్లు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య వరంగల్ పశ్చిమ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్‌ల ఆధ్వర్యంలో జస్టిస్ పుంజాల శివశంకర్ 95వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన' వెనుకబడిన 'కులాల వారికి రిజర్వేషన్ కోసం నిరంతరం పోరాడి సాధించిన మహనేత ఆదర్శప్రాయులు జస్టిస్ పుంజాల శివశంకర్ 1929 ఆగస్టు 10న రంగారెడ్డి జిల్లా మామిళ్ళపల్లి గ్రామంలో జన్మించారని, అమత్సర్ నుంచి బిఏ పట్టాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయ శాస్త్రపట్టాను పొందారన్నారు.రు 1974 -75 మధ్యకాలంలో హైకోర్టు న్యాయవాదిగా పనిచేశారు. 1980లో ' సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి గెలుపొంది ఇందిరాగాంధీ మంత్రివర్గంలో కేంద్రా న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడు 1985 -1993 సంవత్సరంలో గుజరాత్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు తదుపరి రెండవసారి విదేశీ వ్యవహారాల శాఖ మానవ వనరుల శాఖ కేంద్ర మంత్రిగా పనిచేశాడు 1987- 88 మధ్యకాలంలో ప్లానింగ్ కమిషనర్ చైర్మన్‌గా పని చేశాడన్నారు. 1994- 95 సంవత్సరంలో సిక్కిం గవర్నర్‌గా 1995- 96 వరకు కేరళ గవర్నర్‌గా పని చేశారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పేరుకారి శ్రీధర్, జిల్లా కార్యదర్శి పూజారి సత్యనారాయణ, మాందాడి మనోజ్ కుమార్, కోల జనార్దన్, యూత్ అధ్యక్షులు మాడిశెట్టి, వరుణ్ తోట రమేష్, కొండ్ర సతీష్ కుమార్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



రుణమాఫీ సమీక్షలో మాజీ జడ్పీటీసీ గుడి

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతు రుణమాఫీ ప్రక్రియలో ఏర్పడిన సమస్యల పరిష్కారం గురించి శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో పాటుగా మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మండలపరిధిలోని రుణమాఫీ కాని రైతుల వివరాలు వెల్లడించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్‌డీవో కొమురయ్య, జిల్లా వ్యవసాయా అధికారి వినోద్‌కుమార్, వ్యవసాయ అధికారులు , బ్యాంకు అధికారులు , నాయకులు , రైతులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ ఆరోగ్య సివిర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆయుష్మాన్ భవ ఆరోగ్య సివిర్ ప్రోగ్రాం ప్రతి నెల రెండవ శనివారం నిర్వహిస్తున్నట్లు సూపర్ ఇండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోనీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల ప్రైవేటు హాస్పటల్ కు వెళ్లకుండా ఉండడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపిందని అందులో భాగంగానే ఉన్నతాధికారులు ప్రతి రెండవ శనివారం నిర్వహించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసిందని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చర్మవ్యాధుల డాక్టర్ సుప్రజ, డెంటల్ డాక్టర్ దీప్తి, జనరల్ డాక్టర్ సిద్ధి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

డిప్యూటీ తహశీల్దార్ ఫణి కిషోర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఫణికిషోర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు తమ సమస్యలను తెలియజేసినట్లయితే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఇక నుంచి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గిర్దావర్‌లు శ్రీనివాసరావు, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి రూ.ఐదువేల ఆర్థికసాయం



నవతెలంగాణ- బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామంలో మల్ల కుమార్-శ్రీవాణి దంపతుల కుమారుడు మల్ల వరుణ్ పదవ తరగతిలో మండల టాపర్ గా నిలిచాడు. అతనికి బాసర ఐఐటీలో సీటు సీటు వచ్చింది కాని సరస్వతీ కనికరించిన లక్ష్మీ కనికరించలేదు అన్నట్లుగా ఉంది అతని పరిస్థితి. రెక్కాడితే గాని డొక్కాడని వారి తల్లిదండ్రుల పరిస్థితిని చూసి అతని చదువులకయ్యే ఖర్చుకు సామాజిక సేవకర్త కోడూరు శివకుమార్ గౌడ్ తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, వడ్ల నరసయ్య, పట్టంశెట్టి భద్రయ్య, ఎండీ. ఇమ్రాన్ పిట్టల బాలరాజు, పసుల రమేష్, దాసరపు కరుణాకర్, మల్ల నాగయ్య, మల్ల సతీష్ పసుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో మాక్కాల రాజయ్య భార్య కనకవ్వ మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే గ్రామ శాఖ తరపున రూ.4 వేలుఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...

ప్రజల కోసమే.... ప్రజా కవులు, గాయకులు పనిచేయాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో ప్రజా కవులు, గాయకులు ప్రజల కోసమే పనిచేయాలని, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తమ వంతు కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ప్రముఖ గాయకుడు గిద్దె రాంనర్సయ్య దళం ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ప్రజా కళలకు అద్దం పట్టే విధంగా కళాకారులను ప్రోత్సహిస్తూ, కళాకారులకు నూతన ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న పేరిట ఈ అవార్డ్స్ గిద్ద గళం ఆధ్వర్యంలో అందజేయడం అభినంద నీయమన్నారు. కళాకారుడు గిద్దె రాంనర్సయ్య, వారి బృందాన్ని ప్రశంసించారు. తొర్రూరు, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలంతా అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గిద్దె రాంనర్సయ్య, జూపాక శివ,గట్టగళ్ళ సంజీవ, గొలుసుల రంజిత్, గుండెకారి సునీల్, ఉప్పరపల్లి రాజు, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 24వ వార్డు లెనిన్‌నగర్ కవనెంట్ చర్చ్ వద్ద శనివారం ఇండియా క్రిస్టియన్ మినిస్ట్రీస్(ఐసీఎం) ఆధ్వర్యంలో వీల్‌చైర్స్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పాల్గొని వికలాంగులకు ఉచిత వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, ఐసీఎం జిల్లా అధ్యక్షులు సేవ్య సెక్రటరీ గణేష్, మార్నేని కిరణ్, ఏలీయా, అబ్రహం కవనెంట్ చర్చ్ ఫాదర్ పౌల్, మోషయ్య పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్ ఉదారత...

'బోనాల పండుగ' నిర్వాహణకు రూ.1.50 వేలు అందజేత



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ తన ఉదారతను చాటుకున్నారు. ముత్యాలమ్మ బోనాలకు ఏర్పాట్లకు గాను రూ.ఒకలక్ష50 వేలు వితరణ చేశారు. గూడూరు, చంద్రుగూడెం, గొల్లగూడెం, వడ్డెరగూడెం శివారు గ్రామాల్లోని ముత్యాలమ్మ బోనాల సందర్భంగా దేవాలయాలకు కలర్స్, లైటింగ్, డీజే సౌండ్స్, కుల వృత్తుల వారికి అయ్యే ఖర్చులకు గాను తాను ఆర్థిక చేయూతనిచ్చినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా తను పండుగ నిర్వహణకు ముందుకొచ్చినట్టు తెలిపారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ప్రజల అవసరాల కోసం పనిచేస్తాం

మడిపల్లి ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి






నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజల అవసరాల కోసం నిరంతరం పనిచేస్తామని మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గ్రామంలో వీధుల వెంట వర్షాలకు నీటి నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి నిరు నిలవకుండా ఉండేందుకు ప్రజల ఇండ్లలోకి నీరు వెళ్లకుండా సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు పాటుపడతామని అన్నారు. ఇండ్లలోకి నీరు వెళ్లకుండా సహాయక చర్యలు చేపట్టిన గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

ముత్యాలమ్మ పండుగకు ఏర్పాట్లు



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ బుధవారం బోనాలుగా పండుగ జరుగుతున్న సందర్భంగా 3,4,5, వార్డులో ఉన్న ముత్యాలమ్మ గుడి కౌన్సిలర్లు గుడి ఏర్పాట్లు వాటికి మరమ్మతులు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు పానుగోత్ సుజాత వెంకన్న, రేఖ లలిత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గుగులోత్ సింధూర రవి నాయక్, మున్సిపల్ కమీషనర్ కుమారస్వామి సహకారం తో నిర్వహణ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ గుగులోత్ వీరన్న, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆలయం'కు వెండి ఆభరణాలు అందజేత



నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వ రస్వామి ఆలయంకు పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ దంప తులు రూ.100116 విలువ గల వెండి ఆభరణాలను శనివారం ఆలయ పూజారికి అందించారు. స్వామి వారికి అందజేసిన వెండి ఆభరణాలలో వెండిపళ్లెం, వెండిగ్లాస్, వెండి రజితహారం, తదితర ఆభరణాలు ఉన్నాయి.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా ఓలం ప్రభు కిరణ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారస్తుల సమక్షంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షు లుగా ఓలం ప్రభు కిరణ్, ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, కోశాధికారి కొల్లూరి రమేష్, ఉపాధ్యక్షులు శ్రీరామ్ కిరణ్, సహాయ కార్యదర్శి కట్కూరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రభు కిరణ్ మాట్లాడుతూ... తనకు ఇచ్చిన బాధ్యతను సమ ర్ధవంతంగా నిర్వహిస్తానని అన్నారు. బాధ్యతను కట్టబెట్టిన చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసులు... మీకోసం...

- గుడుంబా బాధితులకు పోలిస్‌శాఖ చేయూత
- ఉపాధి కల్పనకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు పంపిణీ
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





నవతెలంగాణ-మహబూబాబాద్/కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా గూడూరు, గంగారం, కొత్తగూడ ప్రాంతాల్లో కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వారు నాటు సారా మహమ్మారి ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలు ఉన్నాయి. వారి జీవితాలు చిన్నాభిన్నం కాకుండా వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ జిల్లా పోలిస్‌శాఖ మీకోసమే మేమున్నామంటూ చేయూతనిస్తున్నారు. శనివారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆధ్వర్యంలో డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు నేతృత్వంలో గుడుంబా బాధిత కుటుంబాల ఉపాధి కల్పనకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ...మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఎస్పీ కంకణం కట్టుకున్నారని, అదే సంకల్పంతో జిల్లా పోలిస్ యంత్రాంగం మొత్తం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు. మారుమూర పల్లెల్లో కూడా గుడుంబా వల్ల జరిగే నష్టాల పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ మాట్లాడుతూ... గుడుంబా వల్ల నష్టపోయిన వారు మిగితా వారికి గుడుంబా దుష్ప్రబావాలపై అవగాహనా కల్పించాలని అన్నారు. పోలిస్ కళాబృందాలతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావారాలపై దాడులు నిర్వహించి సుమారు రూ.కోటి60లక్షల విలువైన గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం చేసినట్టు తెలిపారు. పోలిస్ దాడులతో కొంత మేర గుడుంబా నిర్మూలించినట్టు చెప్పారు. గంజాయి మత్తులో యువత పడొద్దని అన్నారు. యువత వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలిస్‌శాఖ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. మారుమూల ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్యం తెలియని ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవొద్దు అన్నారు. మూఢనమ్మకాలను విశ్వసించి మోసపోవద్దు అన్నారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా గంజాయి, గుట్కా, గుడుంబా వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం భర్తను కోల్పోయి అవస్థలు పడుతున్న వారికి కుట్టు మిషన్లు, తోపుడు బండ్లను, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గూడూరు సీఐ బాబురావు అధికారులకు అభినందనలు తెలిపారు. గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్, గంగరం ఎస్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామీణ యువత పెడదారి పట్టొద్దు : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-గూడూరు

గ్రామీణ యువత పెడదారి పట్టవద్దని, మత్తు పదార్థాలు, గంజాయి బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో వాలీబాల్ టీం సభ్యులను పరిచయం చేసుకొని టాస్ వేసి యువతకు వాలీబాల్ క్రీడలలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా స్ఫూర్తి పెంపోందించుకోవాలని అన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించనున్నామని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలిస్‌శాఖ తరపున డ్రాయింగ్ కాంపిటీషన్(చిత్రాలేకణం) నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థులు చిత్రాలు వేసి సమీప పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని అన్నారు. స్కూల్ విద్యార్థులు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుమలరావు, సీఐ బాబురావు, ఎస్సై గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

వయనాడ్ బాధితుల కోసం సీపీఐ(ఎం) విరాళాల సేకరణ



నవతెలంగాణ-గార్ల

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ప్రకతి విలయతాండవంతో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు సహాయం గా సిపిఎం అధ్వర్యంలో సేకరించిన 8620 రూపాయల విరాళాలను అ పార్టీ నాయకులు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కు శనివారం అందించారు.రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు మండలంలో సేకరించిన విరాళాల ను జిల్లా కమిటీ కి అందజేయనున్నట్లు కందునూరి శ్రీనివాస్ తెలిపారు. వయనాడ్ వరద బాధితులకు విరాళాలు ఇచ్చి అండగా నిలిచిన వారికి ఈ సందర్భంగా శ్రీనివాస్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.నాగేశ్వరరావు, కోటయ్య, బిక్షం,సాయి, రాంబాబు తదితరులు ఉన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఐ(ఎం) పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేరళ, రాష్ట్రంలోని వయనాడులో వర్షాల వల్ల కొండ చర్యలు విరిగిపడి వరదలో చిక్కుకున్న బాధితుల సహాయార్థం కోసం సిపిఎం పార్టీ మండల కమిటీ, అంబేద్కర్ సెంటర్ నుండి పూలే సెంటర్ వరకు విరాళాలు సేకరించినారు. సేకరించిన మొత్తం రూ. 10000/వేల రూపాయలను సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, బొబ్బల యాకోబు రెడ్డి, మండల కమిటీ సభ్యులు అల్బుగొండ సావిత్ర, కవటి నరసయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, మరియు కదిర రాజు పాల్గొన్నారు.



తొర్రూరులో దొంగల హల్‌చల్

రెండు షాపుల్లో దొంగతనం

ఘటన స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ సురేష్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మెయిన్ రోడ్డు లోని బస్టాండ్ సెంటర్‌లో ఒకేసారి రెండు షాపుల్లో దొంగలు పడిన ఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. షాపు యజమానులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక భవాని జనరల్ స్టోర్స్, పద్మావతి క్లాస్ స్టోర్స్ యజమానులు రోజులాగే శుక్రవారం రాత్రి షాపులకు తాళాలు వేసి వెళ్ళిపోయారు. శనివారం ఉదయం చూసుకునేసరికి షాపు తాళాలు పగలగొట్టి ఉన్నాయని షాపు యజమానులు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకొని బైక్‌పై వచ్చి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు. భవాని జనరల్ స్టోర్స్ లో సిగరెట్స్, కొంత నగదు, సీసీ కెమెరా డీవీఆర్ బాక్స్ దొంగిలించారని, అలాగే పద్మావతి బట్టల షాపులో సుమారు రూ.70వేల విలువచేసే దుస్తులు దొంగిలించారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా సదరు షాపులను డిఎస్పి వి సురేష్ సందర్శించి వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం. నైట్ పెట్రోలింగ్ సరిగా లేకపోవడంతో ప్రధాన రహదారులపై కూడా దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త పడాలి

- తొర్రూర్ విద్యుత్‌శాఖ డీఈ మధుసూదన్



నవతెలంగాణ-మరిపెడ

రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మోటర్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్‌లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్‌శాఖ తొర్రూర్ డీఈ మధుసూదన్ సూచించారు. సీఎండీ ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. మరిపెడ సబ్ డివిజన్ ఏడీఈ లోక్ నాద్ రెడ్డితో కలసి డీఈ మధుసూదన్ పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో తరుచూ హెచ్చుతగ్గులు అవుతుంటాయని, రైతులు కెపాసిటర్‌లు అమర్చక పోవడంతో మోటార్లతో పాటు ట్రాన్స్ఫార్మర్స్‌పై అధిక భారం పడి కాలిపోతుంటాయన్నారు. అందుకు రైతులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు స్టార్టర్లకు ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పంట పొలాలల్లో విద్యుత్ స్తంభల మధ్య లూజ్ లైన్లు, వంగిన విద్యుత్ పోల్స్ లేకుండా పొలం బాట కార్యక్రమంలో సరిచేయనున్నట్లు తెలిపారు. అలాంటివి ఏమైనా ఉంటే రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారమిచ్చి సరి చేసుకోవాలన్నారు. రైతుల కోసం నిరంతరం పనిచేస్తున్న విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు. మరిపెడ, ఎల్లంపేట, చిన్న గూడూరు సెక్షన్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట ఏఈ అజయ్, సబ్ ఇంజినీర్ రూభినా, లైన్ మెన్ వెంకన్న పాల్గొన్నారు.

'సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. శనివారం కేసముద్రం మండలంలోని పలు సంక్షేమ హాస్టళ్లను జిల్లా కో-కన్వీనర్ సూర్య ప్రకాష్, సింహాద్రి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్ ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అన్నారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చరణ్, అరుణ్, తిలక్, పవన్ , విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

'బోధవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి'



నవతెలంగాణ-గార్ల

బోధ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా బోధ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి సహకరించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళి, రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎండిఎ), రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ ఆరోగ్యా కార్యక్రమంలో భాగంగా బోధ వ్యాధి నిర్మూలనకు మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో ప్రారంభించారు. అనంతరం నోడల్ వైద్య అధికారి రాజ్‌కుమార్‌జాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సంవత్సరానికి ఒక సారి అల్బెండజోల్, డీఈసీ మాత్రలు వేసుకోవడం ద్వారా వ్యాధి రాకుండా కాపాడ వచ్చని అన్నారు. శరీరం లో వ్యాధి లక్షణాలు రావడానికి 10-20 సంవత్సరాల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. శరీరంలో మైక్రో ఫైలేరియా లార్వా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకోవాలని సూచించారు.అనంతరం పలువురికి మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డీఐఓ డాక్టర్ లక్ష్మి నారాయణ, డీఎల్పీఓ దీరావత్ కనకదుర్గ, ఎంపీడీఓ మంగమ్మ, అధికారులు రామకష్ణ, పురుషోత్తం, సంపూర్ణ, సక్కుబాయి, ఇస్మాయిల్,కిషన్, శ్రీహరి, రాజకీయ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్,జి.వెంకటరెడ్డి, విమల్ కుమార్ జైన్, ఆశాలు, అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం పట్టణంలో ఫోటోగ్రాఫర్ సామల ప్రవీణ్ తండ్రి రమేష (సామ్యేలు) ఇటీవల గుండెపోటుతో మరణించారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులు భార్య వెంకటమ్మ, కుమారుడు ప్రవీణ్‌ను సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి 75 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య మాట్లా డుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్, సామల సూర్యం, అనుమాస కుమార్, ఫోటోగ్రాఫర్ల సంగం మండల అధ్యక్షులు కుర్ల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల ప్రిన్సిపాల్‌గా మాలోత్ సోమోజీ నాయక్

నవతెలంగాణ - మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా అదే పాఠశాల టీచర్‌గా మాలోత్ సోమోజీనాయక్‌కు ప్రభు త్వం పూర్తి బాధ్యతలను అప్పగించింది. శనివారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలకు అధ్యాపక బందం సిబ్బంది విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. గతంలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన కృష్ణకుమార్ పదవీ విరమణ పొందిన తర్వాత, ఆనాటి వైస్ ప్రిన్సిపాల్ కు బాధ్యతలు తీసుకోగా, ఇటీవల కాలంలో కౌన్సిలింగ్‌లో భాగంగా ఉద్యోగులందరూ బదిలీ అయ్యారు. దీంతో సోమోజికి ప్రిన్సిపాల్ గా అవకాశం దక్కింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు వీరన్న, శ్రీనివాస్ నాయక్, తదితరులు ఉన్నారు.



ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు పాటుపడాలి

- ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ సామాజిక సేవకు తమకు తోచిన విధంగా పాటు పడాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్రెడ్డి పిలుపుని చ్చా రు. శనివారం లయన్స్ క్లబ్ వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో లయన్ కొండ్లె ఉమేష్ జన్మది నోత్సవం సందర్భంగా అల్పాహార వితరణ, గోశాలలోని గోమాతలకు గోదాన తౌడు, కూరగాయలు అందజే శారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జన్మదినోత్సవం, వివాహ దినోత్స వం సందర్భంగా లయన్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి వారి శుభ కార్యాల సందర్భంగా సామాజిక సేవకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగురి వెంకన్న, రేగురి శ్రీదేవి, అధ్యక్షుడు లయన్ కందగడ్డ సోమశేఖర్, లయన్స్ క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ ప్రధాన కార్యదర్శి చిలకమారి రామచంద్రయ్య, కోశాధికారి తల్లాడి హీరాదర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీను, లయన్ సభ్యులు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రంగు రాములు

నవతెలంగాణ-పెద్దవంగర

బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రంగు రాములు గౌడ్ నియమితులయ్యారు. శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర రావు చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రంగు రాములు గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'లాలయ్య'కు ఎన్డీ ఘన నివాళి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు మోకాళ్ళ లాలయ్య(68) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆయన మృతి పట్ల సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కమిటీ విచారం వ్యక్తం చేస్తూ లాలయ్యకు ఘన నివాళులర్పించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యకం చేశారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ళ రమేష్, ఎస్ రాంబాబు, గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
ఆదివారం ఆగస్టు 11, 2024 www.navatelangana.com

దమ్ము ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లాలో దారుణం జరిగింది. ప్రమాదవశాత్తు దమ్ము ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామం విషాదంలో మునిగింది. ఈ ఘటన జిల్లాలోని తాడ్వాయి మండలం లోని ఊరటం గ్రామ పంచాయతీ పరిధిలో గల కన్నెపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గొంది కృష్ణారావు గత కొన్ని



సంవత్సరాలుగా కడారి మోహన్‌రెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అందులో భాగంగా జంపన్న వాగు సమీపంలో బీరెల్లి రామ్‌రెడ్డి పొలంలో దమ్ము చేస్తుండగా ట్రాక్టర్ కేజీ వీల్స్ తిరగబడి గొంది కృష్ణారావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న తాడ్వాయి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. అతనికి భార్య సరోజన, నవ్య శ్రీ శ్రావణి అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



అడ్వకేట్ సిద్దార్థను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ కాశిబుగ్గ

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రను శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీలో కలిసి కతజ్ఞతలు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్ర సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను బలంగా వినిపించడం వల్లనే వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు.ఈ సందర్భంగా న్యాయవాది సిద్ధార్థ లూత్రాకు పూల బొకే అందించి, శాలువతో సన్మానించి కతజ్ఞతలు తెలిపారు. సిద్ధార్థ లూత్రాను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాలు చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, హర్ ఘర్ తిరంగా వరంగల్ జిల్లా కన్వీనర్ భాకం హరి శంకర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర్, ప్రతినిధులు సర్దార్ గోవింద్‌సింగ్, అపురూప రజనీష్, నోముల రతన్, గాదె బిక్షపతి, తిలక్, సిద్ధోజు శ్రీనివాస్, గుర్రపు రవి, పెరికాటి హరి, మస్నా దిలీప్, అరికల రవి పాల్గొన్నారు.

వృద్ధురాలని చేరదీసిన 'సహృదయ'

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని పెంచికల్ పేట గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కనగల బస్టాండులో నివాసముంటున్న అనాథ వృద్ధురాలని హనుమకొండలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకులు చేరదీస్తారు. గుర్తుతెలియని వృద్ధురాలు కొన్ని రోజులుగా బస్టాండ్‌లోనే నివాసం ఉంటూ, స్థానికులు ఇచ్చిన ఆహారాన్ని తింటూ జీవిస్తుంది. ఆమె దౌర్భాగ్య పరిస్థితిని గమనించిన స్థానికులు సహృదయ వృద్ధాశ్రమం నిర్వాహకులకు సమాచారం అందించారు. దీనికి వెంటనే స్పందించిన వద్ధాశ్రమ నిర్వాహకురాలు యాకుబి శనివారం అక్కడికి చేరుకొని వద్ధురాలికి ఆహారం తినిపించారు. వద్ధురాలి వివరాలు ఆరా తీయగా ఆమె నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. అనంతరం ఆమెను తమ వృద్ధాశ్రమానికి తీసుకెళ్లారు. వృద్ధురాలిని చేరదీసిన సహృదయ వద్ధాశ్రమ నిర్వాహకులకు స్థానికులు కతజ్ఞతలు తెలిపారు.

బినామీలకే తునికాకు బోనస్

లబోదిబోమంటున్న అర్హులైన కూలీలు
కోటి రూపాయల బోనస్ మంది పాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

తునికాకు కోసం అడవిలో పాములు, తేళ్లకు ప్రాణాలను పణంగా పెట్టి తునికాకు తెస్తే ప్రభుత్వం బోనస్‌ను అర్హులకు ఇవ్వకుండా బినామీలకిస్తూ కూలీల పుట్టగొడుతుంది. కల్లేదారులు వారికి నచ్చిన పేర్లను ఫారెస్టుశాఖకు అందించడం, సెక్షన్, బీట్‌ఆఫీసర్లు కలిసి కల్లేదారులతో కుమ్మక్కై కూలీలకు వచ్చే బోనస్‌ను అర్హులకు ఇవ్వకుండా బినామీల పేర్లతో లాగేసు కుంటున్నారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో వేసవికాలంలో గిరిజనులు, పేద కూలీలు ప్రతి ఏడాది తునికాకు సేకరిస్తుంటారు. తునికాకు కాంట్రాక్టర్‌లు తునికాకు సేకరణ కోసం ఏర్పాటు చేసి కల్లేదారులను ఆ ప్రాంతంలోని వ్యక్తిని కల్లేదారుడిగా నియమిస్తుంటారు. కాగా, ఈ కల్లేదారులు ఇదే అదునుగా భావించి కూలీలకు ఇవ్వాల్సిన తునికాకు డబ్బులు,



ప్రభుత్వం కూలీలకు అందజేసే బోనస్ డబ్బులు గానీ ఇవ్వకుండా కూలీల పొట్టగొడుతున్నారు. ఏటూరు నాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, గోవిందరావు పేట మండలాల్లో 31గ్రామాలకుగాను ఇటీవల మంత్రి సీతక్క రూ.90.25లక్షల చెక్కును బాధితులకు అందజేశారు. వారి వ్యక్తిగత కాతాల్లో జమ అయినట్లు తెలిపారు. అయితే మొత్తంగా నాలుగు మండలాల్లో 3240మందికి గాను రూ.1కోటి75లక్షల బోనస్ రావాల్సి ఉండగా అందులో రూ.90.25 లక్షలు ఇప్పటికే చెల్లుబాటు అయ్యాయి. అయితే ఆయా గ్రామ్లాలో చాలా మంది తునికాకు కూలీలు అసలైన వారికి ఇవ్వకుండా నకిలీలు, బినామి పేర్లకు వేలకు వేలు డబ్బులు వేసి నిధులు కాజేసినట్లు ఆరోపిస్తున్నారు. కూలీలు కల్లేదారులను ప్రశ్నిస్తే నోటికి వచ్చిన మాటలు తిడుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తునికాకు సేకరించేటప్పుడు కల్లేదారుడు ఇచ్చిన కార్డు ఉన్నప్పటికీ కల్లేదారులు మాకు ఏమితేలియదని బూకాయిస్తున్నట్లు కూలీలు మొరాెట్టుకున్నారు. రొయ్యూర్ గ్రామానికి చెందిన సుమారు వంద మంది తునికాకు కూలీలు ఏటూరునాగారంలోని అటవీశాఖ రేంజ్ కార్యాలయానికి వచ్చి రేంజర్ అబ్దుల్ రెహమాన్‌తో మొరపెట్టుకున్నారు. కల్లేదారులు అంతా కలిసి మాకు డబ్బులు ఇవ్వడం లేదని, మాకు న్యాయం చేయాలని అన్నారు. ఇటీవల వచ్చిన బోనస్ డబ్బులు అందులో ఎవరు అర్హులు లేరని, అందరు బినామీలేనని రేంజర్‌కు తెలిపారు. దాంతో రేంజర్ తునికాకు కార్డులను పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకుంటానని కూలీలకు తెలిపారు.

నలుగురు కోసినా అందని బోనస్

మా ఇంటిలో నలుగురం కలిసి తునికాకు సేకరించామని, 2016 నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి బోనస్ కూడా మాకు అందలేదు. తునికాకు డబ్బులు కూడా కల్లే దారులు సరిగా ఇవ్వలేదు. మా కష్టాన్ని కల్లేదారులు, అధికారులు కలిసి దోచుకుంటున్నారు. ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి.



సుదారి సమ్మయ్య (తునికాకు కూలీ, రొయ్యూర్)

చేయివిరిగింది.. ఫలితం దక్కలేదు

తునికాకు కోసే సమయంలో నాకు చేయి విరిగింది. ఈ విషయాన్ని ఫారెస్టు అధికారులు గుర్తించి ఫోటోలు తీసి ఉన్నతాధికారులకు పంపించారు. కానీ ఎలాంటి ఫలితం లేదు. కనీసం చేయి విరిగినందుకు కూడా డబ్బులు కట్టించకపోగా ఒక్క రూపాయి కూడా బోనస్ డబ్బులు రాలేదు. నేను చావుకు దగ్గర అవుతున్నానే తప్పా ప్రభుత్వం పేదవాళ్లను గుర్తించడం లేదు.



గజ్జెల లక్ష్మీ (రొయ్యూర్)

ఆధారాలు ఉంటే పరిశీలిస్తాను

కూలీలు వారి సమ స్యను తెలిపారు విష యాన్ని ప్రభుత్వ దష్టికి తీసుకెళ్తాను వారి దగ్గర ఉన్న పూర్తి వివ రాలను సేక రించి వారికి న్యా యం జరిగేలా చూస్తాను.



అటవీ శాఖ రేంజర్ అబ్దుల్ రెహమాన్

పెండింగ్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

ఎంజేపీ గురుకులం సొంతభవనానికి నిధులు విడుదల చేయాలి
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని పెండింగ్‌లో ఉన్న వివిధ అభివద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహాత్మ జ్యోతిరావు పూలే గురు కుల పాఠశాల సొంత భవనానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సారంగపాణి మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నల్లబెల్లి మండలానికి మహాత్మా జ్యోతిరావు పూలే



గురుకుల పాఠశాలను తీసుకు వచ్చారని,నల్లబెల్లి మండలానికి మంజూరైన మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల దుగ్గొండి మండలం, గిర్నిబావిలో నడుస్తుండగా నల్లబెల్లి మండలంలో సొంత భవనం నిర్మించడానికి స్థలాన్ని ఇవ్వాలని ఆనాటి సీఎస్, సీఎం, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేసినట్టు తెలిపారు. అయితే మేడపల్లి గ్రామ యశోద హాస్పిటల్ యజ మాన్యం వారి భూమిని ప్రభుత్వానికి దత్తత ఇచ్చారు. నేడు ఆ స్థలం గురుకులానికి ప్రభుత్వం కేటాయించడం హర్షనీయం అని అన్నారు. రహదారులు, నాగరాజుపల్లి మీదుగా మేడ పల్లికి బీటిరోడ్డు మంజూరు చేయించినా ఇప్పటికీ పూర్తి చేయక పోవడం దురదృష్టక రమన్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం మండలంలో మంజూరైన బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి గురుకులానికి సొంత భవనం నిర్మించడానికి నిధులు విడుదల చేసేలా కృషి చేయాలని కోరారు.

వధూవరులకు నాగుర్ల ఆశీర్వాదం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన జూంకజువ్వ రాజమ్మ - సమ్మయ్యల కనిష్ట పుత్రిక సుజాత - యశ్వంత్ ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, నాయకులు నాగుర్ల సంతోష్, జుంక జువ్వ తిరుపతి యాదవ్, మోర్తాల దేవేందర్, కోడపాక స్వామి, హంస రెడ్డి, గుర్రాల సాంబ రెడ్డి, రవీందర్ రెడ్డి, వరికేల రాజు, సురావు నర్సింగరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలకు ఘనంగా స్వాగతం పలకడం మన అందరి బాధ్యత

బండారి సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-ధర్మసాగర్

రాజ్యాంగ ఫలాలకు ఘనంగా స్వాగతం పలకడం మన అందరి బాధ్యత అని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎస్సీ వర్గీకరణ రథసారథి మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుండి ఈనెల 13న హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయానికి వస్తురాన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీ కోటపై విజయకేతనం ఎగర వేసిన మహనీయునికి ఎత్తున ఘన స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నో ఏళ్లుగా తను అకుంట దీక్షతో చేపట్టిన ఎస్సీ వర్గీకరణ సాధించి రాజ్యాంగఫలాలను మోసుకొస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలకడం మన అందరి బాధ్యత అన్నారు.